అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో నూతన స్థితి

నూతన పరిస్థితుల పరిణామంలో సమాచారసంస్థ నిరుపయోగం

కొమిన్‌ఫారం పత్రిక సంపాదకీయం

కమ్యూనిస్టు, కార్మికవర్గ పార్టీల సమాచారసంస్థ, "సుస్థిరశాంతి కోసం, ప్రజాతంత్ర ప్రజాస్వామ్యం కోసం" అనే ఆ సంస్థ పత్రికా 1947 సెప్టెంబరులో స్థాపించబడ్డాయి. యుద్ధానంతర కాలంనాటి అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సమాచార సంస్థను నిర్మించడం అవసరం అయింది. ఆ నాడున్న పరిస్థితుల్లో శాంతి ప్రయోజనాల కోసమూ, శ్రామికవర్గంయొక్క ప్రధానాశయాల రక్షణకోసమూ, కమ్యూనిస్టు కార్మికవర్గ పార్టీలమధ్య సంబంధాలు లేకపోవడంవలన కలిగినలోటును భర్తీచేసి, వారి మధ్య సంబంధాలు బలపరచడం కోసమూ సమాచార సంస్థ వంటి దానిని ఏర్పరచవలసిన అవసరం ఏర్పడింది. ఒకరి అనుభవాల నొకరికి అందచేయడమూ, అవసరపడితే పరస్పరాంగీకారంతో కమ్యూనిస్టుపార్టీల కార్యక్రమాలను సమన్వయ పరచడమూ బాధ్యత ఈ సమాచారసంస్థకు వప్పజెప్పబడింది.

యుద్ధానంతరం పెట్టుబడిదారీ దేశాలలోని అభివృద్ధి నిరోధక శక్తులు ఆయుధ నిర్మాణాన్ని తీవ్రంచేశాయి. ప్రజల ప్రజాతంత్ర హక్కులమీద దాడులు ప్రారంభించాయి. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని నిరాఘాటంగా సాగించేయి. ఆ పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీల కార్యవిధానాలలో చురుకుదనం కలిగించేటందుకూ, శాంతి ప్రజాతంత్రాల కోసమూ, శ్రామిక ప్రజల ప్రధాన ప్రయోజనాల రక్షణ కోసమూ కమ్యూనిస్టు పార్టీలూ, కార్మికవర్గ పార్టీలూ నిరంతరాయంగా పోరాటాలు నడుపుతున్నాయి. వీరు తాము సాగిస్తున్న నిస్వార్థసేవ ఫలితంగా శ్రామిక ప్రజానీకంలో అధిక సంఖ్యాకుల విశ్వాసాన్ని, ప్రేమనూ చూరగొన్నారు.

పెట్టుబడిదారీ దేశాలలోని శ్రామికోద్యమం ఈ నాడొక మహాశక్తిగా పరిణతి పొందింది. చరిత్రగతీ, జీవితగతీ, శ్రామికవర్గంయొక్క కష్టజీవులయొక్క ప్రయోజనాలూ కార్మికోద్యమంలోని చీలికల్ని తొలగించి తీరవలసిన పరిస్థితుల్ని కలిగిస్తున్నాయి. శాంతి కోసమూ, సోషలిజం కోసమూ విజయవంతంగా పోరాటం సాగించాలంటే కార్మికవర్గంలో ఐక్యతను గట్టి పరచవలసిన పరిస్థితివుంది. జాతీయంగానూ అంతర్జాతీయంగానూ కార్మికోద్యమంలో ఐక్యతను నెలకొల్పడం ఈనాటి ప్రధాన కర్తవ్యం. ఏకీభవించిన శ్రామికవర్గం తన దేశంలోని మంచి శక్తులన్నింటినీ కూడగట్టుకొని శాంతిని కాపాడ గలుగుతుంది. సోషలిస్టు మార్పులకు మార్గం చేస్తుంది.

శాంతికోసం ప్రజాతంత్రం కోసం పనిచేస్తున్న పార్టీలూ, సంస్థలూమధ్య ముఖ్యంగా శ్రామికోద్యమములోని ప్రధాన శాఖలయిన కమ్యూనిస్టు, సోషల్‌డెమోక్రటిక్ పార్టీలనడుమ, కార్మిక సంస్థలకూ, ఇతర కార్మికోద్యమ సంస్థలకూ మధ్య సహకారానికీ, స్నేహానికీ అవకాశాలీనాడున్నాయి.

అంతర్జాతీయ రంగంలో వచ్చిన ప్రధానమైన మార్పు ఇది. దీని పరిణామంతో శ్రామికోద్యమాలూ, కమ్యూనిస్టుపార్టీలూ అభివృద్ధికీ, వాని కార్యకలాపాలకీ, నూతనావకాశాలు ఏర్పడ్డాయి. సమాచార సంస్థ స్వరూపం కిత్యాగాని, అది సాగించే పని స్వభావం కిత్యాగాని నూతన పరిస్థితులకు అనుగుణంగా లేదు. అందుచేత సమాచార సంస్థలో వున్న శ్రామికవర్గ కమ్యూనిస్టుపార్టీల కేంద్ర కమిటీలు దాని పనిపాటలను గురించి సమాలోచన చేశాక 1947 లో తాము స్థాపించిన ఈ సమాచార సంస్థ అవసరం తీరిపోయిందని నిర్ణయించాయి. అందుచేత సమాచార సంస్థనూ అది నిర్వహిస్తున్న "సుస్థిర శాంతి కోసం, ప్రజాతంత్ర ప్రజాస్వామ్యం కోసం" అనే పత్రికనూ నిలిపి వేయడానికి నిశ్చయించాయి.

నిర్మాణ రూపాల వైవిధ్యం

నిర్దిష్టమైన చారిత్రక ఘట్టంలోని స్పష్టమయిన లక్షణాల్నీ, ఆ ఘట్టంలో తటస్థపడే బాధ్యతల్నీ పార్టీ పార్టీల నిర్మాణ రూపాలూ, వాని కార్యక్రమాలూ నిర్ణయించడతాయని లెనిన్ మహాశయుడు బోధించాడు. కమ్యూనిస్టు కార్మికవర్గాల నిర్ణయం లెనిన్ వుపదేశానికి అనుగుణంగానే వుంది. లెనిన్ బోధించినట్లుగానే అది నూతన చారిత్రక పరిస్థితుల్నీ, కమ్యూనిస్టు, కార్మికవర్గపార్టీల నెదుర్కొంటున్న కర్తవ్యాల్నీ గమనికలోకి తీసుకొంది. అత్యవసర సమస్యలను నిర్మాణాత్మకంగా పరిష్కరించి, ఈనాటి చారిత్రక పరిస్థితుల కనుగుణమైన పరిష్కార మార్గాన్ని ఇచ్చింది.

సమాచార సంస్థను రద్దుపరచటం అంటే కమ్యూనిస్టు, కార్మికవర్గ పార్టీలమధ్యనుండే సోదర సంబంధాలు తెగిపోయాయని కాదు. సోషలిస్టుపార్టీ, కాథలిక్ పార్టీ మొదలైన రాజకీయ పార్టీలూ, సంస్థలూ ఒకరితో నొకరు సంబంధాలనుంచుకొంటున్నాయి. సభలూ, సమావేశాలూ జరుపుకొంటున్నాయి. ప్రతినిధి వర్గాలను పంపుకొంటున్నాయి. ప్రాంతీయంగానో, కొన్ని రాజ్యాలతో కలిసో సలహా సంఘాల్ని ఏర్పరచుకొంటున్నాయి. సంయుక్తంగా ప్రచురణలు చేస్తున్నాయి. ఇది అందరికీ తెలిసిన విషయం. మార్క్సు లెనిన్‌ల బోధలనే సమాన సిద్ధాంతంలో, శ్రామికవర్గంయొక్క శ్రామికప్రజల ప్రయోజనాల రక్షణా, శాంతీ, ప్రజాతంత్రం, సోషలిజం అనే సమానాశయంతో పనిచేసే కమ్యూనిస్టు, కార్మికవర్గ పార్టీలమధ్య సన్నిహిత సంబంధాలుండడం హేతుబద్ధమూ, అవసరమూ కూడాను.

వివిధదేశాలలో విభిన్న పరిస్థితి

కమ్యూనిస్టు పార్టీలన్నీ తమ ఈ సమాన గమ్యాన్ని సాధించేందుకు వేర్వేరు కర్తవ్యాలను నిర్వహించవలసివుంది. వేర్వేరు దేశాలలో వుండే భిన్న భిన్న పరిస్థితులనుబట్టీ, శ్రామికవర్గాల, శ్రామికప్రజల ప్రయోజనాల కోసం జరిపే పోరాటాల స్వరూపం కూడా భిన్నంగానే వుంటుంది. తమ సమాన గమ్యాలకూ, మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీల బాధ్యతలకూ, అనుగుణంగా పనిచేయడంలో అది తమ దేశాలపరిస్థితులకూ, ప్రత్యేకలక్షణాలకూ అనుకూలంగా ఇతర పార్టీలతోనూ, పార్టీల సమూహాలతోనూ సంబంధాలు పెట్టుకొంటాయి. శ్రామికవర్గ ప్రయోజనాలకోసమూ, శాంతి, ప్రజాతంత్ర సోషలిజాల కోసమూ జరిపే పోరాటంలో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొంటాయి.

తమ పనిలోని ప్రత్యేక పరిస్థితులను గమనికలో వుంచుకొని ఇకముందు కమ్యూనిస్టు కార్మికవర్గ పార్టీలు తమంత తామే శాంతి, ప్రజాతంత్ర సోషలిజాలకోసం జరిపే పోరాటాలకూ, శ్రామికవర్గ, శ్రామికప్రజల ప్రయోజనాల రక్షణకూ సంబంధించిన సాధారణ సమస్యలపై ఒకరి అభిప్రాయాల నొకరు తెలుసుకొంటాయి. తెలుపుకొంటాయి. సందేహం లేదు. యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా పోరాటంలోకి ప్రజాసామాన్యాన్ని తేవడంగురించిన సమస్యల్ని పరిశీలిస్తాయి. అంతేకాదు; సోషలిజం కావాలనే వుద్దేశంతో పనిచేసే పార్టీలతోనూ సంస్థలతోనూ శాంతి ప్రజాతంత్రాల స్థిరీకరణకై పనిచేస్తున్న ఇతరసంస్థలతోనూ సహకరించేటందుకు మార్గాలను పరిశీలిస్తాయి.

ఈనూతన పరిస్థితులకు అనుకూలంగా వుండేరీతిగా కమ్యూనిస్టు కార్మికవర్గపార్టీలు సంబంధ బాంధవ్యాలను ఏర్పరచుకొంటాయి. శ్రామికవర్గ అంతర్జాతీయతా సూత్రం ప్రకారం పరస్పరం సహకరించుకొనాలనే అభిప్రాయానికి బలగర్భకం అవుతుంది. శాంతి, ప్రజాతంత్రసోషలిజాల కోసం సాగించే పోరాటంలో వారిని సమీకరించి, ఏకం చేస్తుంది.

ఏడాదికోడాది గడిచేసరికొద్దీ 81 కోట్ల మంది సభ్యులున్న కమ్యూనిస్టు కార్మికవర్గ పార్టీలు అంతకంతకి బలపడుతున్నాయి. గట్టిపడుతున్నాయి. భవిష్యత్తుకమ్యూనిజానికి పునాదిగా పనిచేస్తున్నాయి. వారి విజయాలు లెనిన్ మహాశయుని వుపదేశాల మీద వారికున్న విశ్వాసం బలపరచనే లక్ష్యిస్తున్నాయి. మార్క్సు, లెనిన్, మహాశయుల బోధనలు మార్గం చూపి, తోడుపడుతూంటే కమ్యూనిస్టు కార్మికవర్గ పార్టీలు తమకి నెదురౌతూన్న సమస్యల్ని పరిష్కరించుకుంటూ ధైర్యంతో, నిర్మాణాత్మకంగా పనిచేస్తాయి. నిష్పక్షపాతంతో సంబంధాలు పెంచుకొంటాయి. తమ అనుభవాలను పరస్పరం తెలియపరచుకొంటాయి. శ్రామికవర్గ, శ్రామికప్రజల ప్రయోజనాలకై సాగించే పోరాటంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితాయి.

ప్రజానీకంయొక్క ప్రధాన ప్రయోజనాల ప్రతిఫలంగా, శాంతి ప్రజాతంత్ర సోషలిజాలపోరాటంలో ఎలాగోలు ధైర్యంగా కమ్యూనిస్టు, కార్మికవర్గ పార్టీలు బలం కూర్చుకొని పరిణతి పొందాలి.

ఈ నెల 16 నుంచి 20 వరకూ విజయనగరంలో జరిగిన ఝాన్సీరాఘవనాటకోత్సవాలలో ఉత్తమ నటిగా బహుమానం పొందిన శ్రీమతి నిర్మలాదేవి.

స్వయ ప్రశస్తి

శ్రీ "వల్లపురెడ్డి"

నేను జూడ సామాన్యపు
మనుజుడనే — కాని నాకు
ధరాచక్రమును నడిపే
ధీరత్వము కలదు సుమా!

నా కన్నులలో విలయా
నల జ్వాలలు లేవుగాని
అహిభూషణు నెదిరించెడి
ఆత్మ బలము గలదు నాకు.

పర్వతముల పక్షాలను
పవితో దలియింప, కాని
గునపమ్ముల తో నె వాని
గుండియలను తొలంచెదను.

నా రెక్కల బలమువల్ల
సలుగురికి తిండి పెట్టి
కట్టగుడ్డ, ఉండ ఉనికి
కనికరించ గలను నేను

అణ్వస్త్రపు బలిమిచేత
అహంకార పడు జాతుల
నర్థ నిమేషమ్ము లోన
అంతు కనుక్కొందు నేను.

తరతరాలుగా సాగిన
మారణ మఖ ముఖమునందు
ఘర్మజలము తోసి శాంతి
శ్యామలముగ జేయగలను.

ఎవరికి వారే పలుపలు
త్రోవల జనుచున్న వారు
నేను జూడ సామాన్యపు,
మనుజుడనే-ఐన నాకు
ధరాచక్రమును త్రిప్పే
ధీరత్వము కలదు సుమా!

తరగని పొద్దులు

శ్రీ కె. అంజయ్య

నేను వుదయం లేస్తాను. అంటే అందరలాగా సూర్యోదయం గాక ముందే అనుకోకేరు. కాదు. వుదయం ఆరు గంటలకు అనంతరం. పని గంటలలోపు చేసే సంధికాలంలో ఎన్నడూ లేచి చెరగను అందుచే నన్ను సోమరిపోతు, నిస్దరిద్రుడు అంటుంటారు కొందరు. ఆ పక్షుల కిలకిలలూ, గలగలలు, సూర్యోదయకాంతిలోమిలమిల మెరిసి మురిసిపోయిన దినాలు పది కాలాలపాటు పరుచుకుంది. నిద్రనుంచి మేల్కాంచగానే నిలవేసే సమస్య కాఫీ. కాఫీ ఎలా తాగాలి? వెంటనే శ్రీ శ్రీ అలాపిస్తాడు. "నిర్భాగ్యులం మేము. మా కన్నీ సమస్యలే, సందేహాలే. సమాధానాలు సంతృప్తిపరచవు." సరే కళ్ళు తెరుస్తాను. కళ్ళు తెరిచాక నో లేదా "ఆలేపావానాయనా, నీ కోసమే కాసుక్కూచున్నా"నంటూ అందుకుంటుంది అనుపించిన పెరుగమ్మి. గడపలో కూర్చుని గుండెధుండపక్షిలా రెక్కలాడిస్తూ. ఇయ్యాలైనా యిచ్చేరుందా లేదా? లేకపోతే ఒక్కసారి కదిలిండిగాలేరు ఇయ్యనని సెప్పగాడూ పీడా వదిలిపోద్ది - అని గబ గబా సందులో గుండా మాట్లాడుతుంది. ఏదో ఒక రోజు ఆమె కామాట చెప్పేసి లుంగీగాను, ఒక తుండుగుడ్డగాను మలిచాను. పోక్కా బాగా నజ్జు నజ్జయిపోయింది. కాని నీపువైపు మాత్రం నిమోటురేట్లే గట్టిగా వుంటే పారేయటాని కిష్టంలేక పసందయిన రెండు చేతి రుమాళ్ళుగా తయారుచేశాను ఈఒక్క చిన్న వుదాహరణతోనే మీ రర్థం చేసుకోవచ్చు నన్ను. నాకు చేతి పరిశ్రమలంటే ఎంత అభిరుచి, అభిమానమో, పొదుపరితనాన్ని గూర్చి నా దగ్గర ఎవరెంత నేర్చుకోవాలో? కాని నన్నెవరు గుర్తిస్తారు? పోనీ వ్యవసాయం ఇంటి సరుకంటే ధోవతి లోంచి తీసినలుంగో, తుండుగుడ్డ ఇవి ఎల్లప్పుడూ నన్నంటిపెట్టుకుని సర్వదా నన్ను కాపాడుతుంటాయి. వీటియణం నే నెన్నటికీ తీర్చుకోలేను. అవి పోయిన తిరువాతి నాగతి- ఏమో మంచిరోజులొస్తాయనేగదా అందరం జీవిస్తున్నాం. ఇంకో కొత్తజత, వీటి కంటే ఎంతో విలువైనవి కొంటానేమో ఎవరు చూడొచ్చారు?..... అలా బజారు సరుకుతో బయటికొస్తాను. వస్తూనే ప్రథమాంకంలోనే వేట, కాఫీవేట ప్రారంభమవుతుంది: మొహం మొహాలు చూస్తూ డేన్నో వెతుకుతున్నట్లు చిరునవ్వులం చిందించుకొంటూ నడుస్తాను. ఏమండీ అని ప్రియంగానే సంబోధిస్తారు కొందరు ముఖ పరిచయస్తులు. ఏం కులాసా? అంటూవైదొలగుతారు పరిచయస్తులు. మొహం తిప్పేసి తప్పుకపోతారు మన వారు, దగ్గరివారు, తెదితర సంబంధీకులు. అలా ప్రారంభమైన వేట చౌక్ దాకా వెళ్తుంది మర్చిపోయా ఈ మధ్యలో హోటళ్లవైపు తిరిగి చూస్తాను. లోపల ఎవరైనా ఎరిగున్న ముఖాలు కనబడతాయేనని. కనికరించి కనబడ్డారా? సరాసరి లోనికెళ్తాను. ఏమండీ అతను కనుపించాడా, మనరావు-? ఇద్దరం ఎరిగున్న ఓ వ్యక్తిని జ్ఞాపకం చేస్తాను. లేదండీ అంటూ సన్నగా ధ్వనింతీస్తాడు. ఎంతో బాధపడుతున్నట్టుగా. ఎదుటి మనిషికే అంత బాధగావుంటే ఇంక నామాటే మనాలి? నేనుకూడా కొంతబాధ నటిస్తూ ఇక్కడికే వస్తానన్నాడండి, మరి మైమెంతయింది? ఆఁ యిప్పుడే సరిగ్గా ఈ టైముకే వస్తానన్నాడండి. మరి ఎందువల్ల రాలేదబ్బా అంటూ ఆముదం తాగిన ముఖం సెడతాను. అంతలోనే నారోళ్ళ బాగుండి సప్లయర్ వచ్చి "మీకింకా ఏంకావాలి సర్? ఆఁ మీకేమిటిసార్" అని నన్నుగూడా ప్రశ్నించాడా? ఇప్పుడేం వద్దండి. మా వాడొచ్చినతర్వాత తీసుకొంటాను అని ఈ వైపుకు తిరుగుతాగు. ఫర్వాలేదు. తీసుకోండి ఇద్దరికీ కాఫీ పట్రావోయ్. హూర్చోండి అని మొహమాటాన్నైనా అతనంటాడు. లేదూ నాకర్మంగాలిపోతే సప్లయర్ అడిగినా వీడేమో మాట్లాడడు. అసలు సప్లయర్ అడగనూ అడగడు. అప్పుడు నాబాధ కొలిచావు? ఇంకెందుకు? నిలువు దోపిడీ చేసినంత గాయపడి పరాజితుణ్ణై జిడ్డుమొహంతో, వస్తానండి అంటూ గబగబా దూకి బయటపడతాను. ఆ అగలు పంగలుతోనే పరాజితుడు చౌక్‌కి వెళ్లాగాని తిరిగి చూడడు. అప్పటికిగాని కోలుకొని మళ్ళా మనిషినిగాను.

2

చౌక్‌లో రెండు కాఫీహోటళ్ళు, మూడు కిల్లీదుకాణాలు వున్నాయి. పోటీలపడ్డ రేడియోలగోల, బ్రాకెట్ ఫీలింగ్‌తో ఎల్లప్పుడూ కళకళలాడుతుంటుంది చౌక్. నాలాంటి జీవులకు అది ఆటపట్టు. నందనోద్యానవనం. అన్నింటిని మరచిపోయి హాయిగా కేరింతలుకొట్టే పసిపాప్లా వుంటారు అక్కడి మనుషులు. అందుకే నేను తరచు అక్కడ చేరుతుంటాను. ఫ్రీస్టైల్ కొట్టు కామేశ్వరరావుకు నేనంటే ఎంతో అభిమానం. నేను చాలా తెలివి కలవాడినని. కాని ఎందుకూ కొరగాకుండాపోతున్నానని ఆయన అభిప్రాయం. నేను రోజూ ఆ పత్రికలూ ఈ పత్రికలూ చదివి వినిపించటం - కామేశ్వరరావు నాకు వీడీలు, బ్రాకెటులో బాగా లంచించినపుడు కొంత డబ్బూ ఇవ్వటం పరిపాటి. అదీ మా యిద్దరి సంబంధం. వెళ్ళి బల్లపై నూర్చుంటాను. "గురువుగారొచ్చారు రండి. తెల్సి చెప్పిస్తాను. ఆఁ ఈయన్ని ఏంది గురువుగారు?" అంటూ బ్రాకెట్ గారి పత్రిక భూతద్దాలతో మూగుతారు ఓ పదిమంది ఫ్రీస్టులు. అయితే ముందు గురుదక్షిణిచ్చుకోండి. కాఫీ కూడా తాగలేదట్లోవుంది అంటాడు కామేశ్వరరావు. కానీపనయ్యా. ఫ్రీ కరెక్టవ్వాలేగాని కాఫీ ఏంది? కూల్ డ్రింక్స్ తాపియ్యాలూ అంటారంతా ఒక్కుమ్మడిగా. ఆ ఇంగ్లీషులోవున్నట్లు నరికి చేసేదం చెవుతాను. ఓహో కిళ్ళా! రెండు కిళ్ళంటే రెండు సున్నాలన్నమాట. అంతేడబుల్ జీరో ఎవరైనా సరే. ఛాలెంజి చేస్తాను. ఇయ్యాల బ్రాకెట్ డబుల్ జీరో. లక్కీ బ్లూ. ఎవరైనాసరే ఇయ్యాల అదే అడండి. డబుల్ జీరో అంటూ గోలగా మళ్ళీ మామూలు చెట్టుకింకి జేరతాను. ఏం కాఫీ తాగలేదా? ఇద్దరమెల్లి ఒక అలేసుకుందాం అటూ దాటిస్తాడు కామేశ్వరరావు పోటుల్లో అడుగు పెట్టగానే మిట్టమధ్యాహ్నపు ఎండలాగానే నా కడుపులో గూడా మండిపోతుంటుంది. అప్పుడే తయారయిన స్వీట్, హాటు కెళ్ళినట్టు కొరిచి దయ్యాల్లా కనబడుతుంటాయి. నాకు తెలియకుండానే నా నాలుక చప్పరిస్తుంది. ఇక చాలే ఊరోక్క ఎవరైనా చూస్తే నవ్విపోతారు అని హెచ్చరించి ఒక్క గుటకేస్తాను. ప్రక్కనే ఒకతను తినకేమీ పట్టనట్లు తలవంచుకుని వేడి వేడి సాంబారు యిడ్లీ నోటిలో, చేతికీ తెప్పిలేకుండా ఆత్రంగా తింటుంటాడు. అతను గూడా నాలాంటి వాడే గావచ్చు. లేకుంటే భోజనపువేళ చద్దిన్లీ ఎవడు తింటాడు? ఇంతవరకు పరగడుపే అన్నట్లు అతని ముఖమే చెపుతుంటుంది. అందుకే అంత ఆత్రంగా, ఆప్యాయంగా తింటాడలేను. పొగలు లేస్తుంటాయి. వాసనలు చిమ్మిస్తుంటాయి. అదృష్టవంతులెవరో స్వీట్ తినలేక పోట్లాడుకుంటుంటారు. కాదు. నన్ను రెచ్చగించి వేళాకోళం చేసి నా కంట్లో పొడిచి పకపకా నవ్వుతుంటారు "లేదండి, ఇప్పుడే భోంచేసి వస్తున్నా. ఇక ఎక్కిళ్ళు క్షమించాలి" అని ప్రాధేయపడుతుంటాడు అదృష్టవంతుడు "కాదు, నాకోసమైనా మీరు తినాలి, తప్పదు, ఒక్క స్వీట్." "లేదండి మీరు బలవంతం చేస్తున్నారు గాబట్టి కాఫీ మాత్రం తాగుతాను. అంతకంటే సహించదు. క్షమించండి" అని కాఫీ కప్పునందుకుంటాడు అదృష్టవంతుడు. నాకు కడుపులో మండుతుంది. అగ్నిగోళంలా సెగలు పొగలు లేస్తాయి నిజం చెపుతున్నాను. నా కప్పుడు ఏడుపు, ద్వేషము, అసహ్యం ముప్పిరిన పెనవేస్తాయి. నాకు తెలియకుండానే ఎవర్నో పెద్దపెట్టునతిడతాను. శపిస్తాను. లోలోపలే పళ్ళు పటపటలాడుతాయి. అంతలోనే "ఇదిగో పంతులూ ఒక్క కాఫీ పట్రావయ్యా స్ట్రాంగ్‌గా వుండాలి. బాగా డబుల్ స్ట్రాంగ్" అని కేకేస్తాడు కామేశ్వర్రావు. లేదు. ఏదన్నా-అని నాలుకి దాకావచ్చి మాట మూగవోతుంది. అంతే, ఇంకేమీ మాట్లాడకుండా కామేశ్వర్రావువైపే కన్నార్పకుండా చూస్తాను. కాని నన్ను గమనించడు అమాయకపు కామేశ్వర్రావు. ఒక అరకప్పు చెరిసగం తాగేసి బయటికొస్తాము. వాములు తినే స్వాములికి పచ్చగడ్డి ఫలహారమన్నట్టు గుక్కెడు పేడినీళ్ళు ఏమూల? ఆ రేనా తీరేనా? ప్చ్.

కాలం మనకోసం ఆగదు. అప్పటికే ప్రొద్దు బాగా నడిసెత్తి కెక్కుతుంది. అందుతోపాటు ఆకలికూడా క్రమేణా పైకెక్కి కడుపు తొక్కుతుంటుంది. కామేశ్వర్రావు కొట్లో బీడీలు, అగ్గిపెట్టె పుచ్చుకుని కాల్చీపుచ్చుకుంటూ మెల్లగా కొంపకుమళ్లుతాను. మా వీధిచివర మూల మలుపులో ఒక పెద్ద అందమైన మేడుంది. పైఅంతస్తులోంచి రోజూ యిదేవేళ ఒకయువతి, మొద్దుమీద అందగత్తెనని చెప్పొచ్చు. ఎక్కిడా మిట్ట పల్లాలు లేకుండా నిలువునా అతకబాదట్లే ఎర్రగా వుంటుంది. తీరిగా పడకకుర్చీలో వాలి తమలపాకులు నెలిచేస్తూ వచ్చేపోయే పామర జనాన్ని పరిశీలిస్తుంటుంది. నేనా వీధి మలుపు తిరగ్గానే అనుకోకుండా నాకళ్ళు పైకెక్కుతాయి. అప్పటికే ఆవిడ నన్ను నిశితంగా శల్య పరీక్ష చేస్తుంటుంది. నేను సూటిగా చూసినా ఆమె కళ్ళేమో ప్రక్కకు తప్పుకోవు. సరేగదా నాలోతు కనుక్కోమన్నట్టు చిలిపిగా గుచ్చిగుచ్చి చూస్తాయి. నా కేమో పాలుపోక సన్నగా ఇకిలిస్తాను. ఆవిడా సకిలించి తుపుక్కుమని క్రిందకు ఉమ్మేస్తుంది. అప్పటికిగాని నా కళ్ళు క్రిందకి దిగి దారిని చూడవు. ఒక వైపున నాకు కడుపులో కాలుతోంటే ఈవిడ తృప్తిగా, హాయిగా భోంచేసి నన్ను ఆటపట్టిస్తోంది. తిలవంచేసుకుని ఇకనా దాటిపోతాను.

3

నాకొంప మలేరియా తగిలిన ముసలమ్మలా వుంటుంది. నా గాలి సోకిన అన్ని వస్తువులు నాలాగే బ్లీచింగుకుపోయి జీవచ్ఛవాల్లా ఎక్కడి వక్కడపడి మూలుగుతుంటాయి. ఒకమూల కిసువు, ప్రక్కనే బొగ్గుల పొయ్యి, అన్నపుగిన్నె, నాంచారు తెచ్చుకునేసత్తుతిపాళి, చిప్పు, పాత పత్రికలతోనుసగసగలాడుతుంటాయి. మరో ప్రక్కగా చింకిచాప, దానిపై లాటరీలో వచ్చిన దుప్పటీ, తలగడ, పుస్తకాలు నా కాకోసం ఎదురు చూస్తుంటాయి. కళ్ళగానే కొద్దితిడవు నడుంవాల్చి బజారు సరుకుతీసి సబ్బుంటే సబ్బుతో, లేకుంటే పవిత్ర జలంతో ఇకి శుభ్రం వుతికి ఆరవేస్తాను. నాకు అన్నం వండటమంటే ఆట్టే కష్టమనిపించదు

దాసు సుపుసూత్రాలు గ్రహించాను గాబట్టి పొవుగంటలోనే అంతా సిద్ధం చేస్తాను. జేబులో డబ్బుంటే సత్తుతిపాలా పుచ్చుకుని రెండుపూటలకు సరిపడా సాంబారు తెచ్చుకుంటాను లేకపోతే పత్యాన్నికని అడిగితే ఓధర్మాత్ముడాలు పెట్టిన ఆ పాత చింతకాయ పచ్చడి వుండనేవుంది. రెండూ నీళ్ళతో కలిపి కలిపి కొంచెంవుప్పేసి జారి పరమాన్నంలా కొట్టేస్తాను నా భోజనం పూర్తవుతుంది. తిరువాత రెండు బీడీలు ఒకదానివెంట ఒకటి వెలిగించి దమ్ము గట్టిగా లాగి నా కవిలి కట్ట ముందేసుకొంటాను. అన్నీ సమస్యలే. ఎన్నో సమస్యలు సంఘర్షణలు అల్లిల్లిగా, సాలెగూడులాగా నన్ను చుట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తాయి మళ్లా మరోబీడీ ముట్టించి తాపీగా రచన కుపక్రమిస్తాను. మీరు ఆశ్చర్యపోవచ్చు. వేళగానివేళ మిట్టమధ్యాహ్నపు వేళ వ్రాయటం ఏమిటా అని? అంతే, నాకదే మంచితడుణం. రాత్రిపూట వ్రాయాలంటే నా కవకాశం వుండకపోవచ్చు. కిరసనాయిలు లేక భోజనం మానేసిన రాత్రులు నాకనేకం. అందుకే నేను జాగ్రత వహించి వెలుగున్నప్పుడే అన్నీ చక్కబెట్టుకుంటాను. అలా జ్ఞానసమాధిలో సామ్రాజ్యం అయిపోతుంది బీడీలుగూడా పట్టిపోతాయి లేచి స్నానంచేసి శుచిగా బజారు సరుకుతో మళ్ళా బయటికొస్తాను. వింతవింత రంగులతో చక్కగా ప్రశాంతంగా వుంటుంది వాతావరణం అంతా నీటుగా టాయిలెట్టాయి, నవ్వుతూ, ప్రేలుతూ ఎక్కడెక్కడికో పోతుంటారు. చిన్నప్పుడు నాకు చాకలెట్ లిచ్చి నాచేత లెక్కల చెప్పించుకున్న బడుద్ధాయిలు ఈనాడు వుద్యోగాలు వెలిగిస్తూ, టకప్ చేసి ఈవినింగ్ షోలతో పొక్కుకు పోతుంటారు. ఎందుకూ పనికిరాని వెధవమొద్దు అని నాచేత బండగుద్దులుతిన్న దద్దమ్మ ఈనాడు పోకిల్లాగా మోటారుసైకిలుతో స్వారీ చేస్తుంటాడు. ఏమిటీ వాళ్ళ జాతకం? వాళ్ళెలా అద్భుతరంతు లయారు? మరి నాకీ గతేమిటి? ఎక్కడుండీ కిటుకు? అని నిలదీసి అడుగుతాను. "డబ్బుడబ్బు అంతా డబ్బులోవుంది" తుండ బ్రద్దలుకొట్టినట్టుగా చెబుతుంది మనస్సు. డబ్బులేనివారికతి?-మెల్లగా నొణుగుతాను. "ఏంలేదు చాటుమే" ఇన్నాళ్లా అరుస్తుంది మనస్సు నాకు భయమేస్తుంది. ఏడుపొచ్చి గుడ్లనీరు కుక్కుకుంటాను. మరి డబ్బు సంపాయించటమెలా? నలుకుతూ పసిపిల్లవాడిలా అడుగుతాను. "ముందు ఈ దురభిమానాన్నుంచి నువ్వు బయటపడాలి. నీ అంతస్తు దిగాలి నువ్వు దిగకపోతే ఎన్నో మార్గాలున్నాయి నీ కిందుబాటులోనే బ్రాకెట్ కంపెనీ వుంది." ఛీ నైతికి పతనం మానవుడెప్పుడూ వున్నతాదర్శంకోసం మహాన్నతికోసం పాటుపడాలి అంటాను ఛీరుడిలా. "నీవు ఏమిచేయాలన్నా దేనికోసం పాటుపడాలన్నా ముందు నువ్వు బ్రతకాలిగా? నీకు వుద్యోగం రాదు. ఎవ్వరూ నిన్ను కన్నెత్తి చూడరు. తాగేందుకు బీడీ పిక్కవుండదు?"-చకనిగా నవ్వుతుంది మనస్సు. నాకు పిచ్చెక్కిపోతుంది. నాతల పోటెక్కిన సముద్రం, ప్రవ్వరిల్లిన అగ్నిపర్వతమైపోతుంది తిరుగుతాను. ఎక్కడికి వెళుతున్నానో తెలియకుండా ఎక్కడెక్కడో తిరుగుతాను. కాళ్ళుతీసేవరకు, సోమవచ్చేవరకు తిరుగుతాను. తిరిగి తిరిగి ఏ తెల్లవారుఝామునో కడుపు మంటతో కొంపకి జేరతాను. దరిద్రపు కొంపలో దీపంగూడా వుండదు. అలాగేగుడ్డివాడిలా తడుముకుంటూ కడుపునిండా నీళ్ళు తాగుతాను. పడుకున్నా నిద్రపట్టదు. చీకటిలో అలాగే చూస్తూంటాను. ఏనాం ఎప్పటికి నిద్రపడుతుందో?

కడపనుంచి కర్నూలుకు బస్సులో ప్రయాణంచేస్తున్న 60 ఏళ్ళ స్త్రీ వడదెబ్బతగిలి మరణించింది.

గ్వాలియర్ పారిశ్రామిక ప్రాంతంలో కడుతున్న ఒక ఇల్లు కూలి ఇద్దరు కార్మికులు మరణించారు.